www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 11 నవంబర్ 2022

5

తూర్పుగోదావరి



ఆన్‌లైన్‌లో ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

జిల్లాలో మొట్టమొదటి ఆన్‌లైన్ ధాన్యం కొనుగోలు ప్రారంభించామని తహశీల్దార్ జి.కనకరాజు తెలిపారు. మండలంలోని ఉండ్రాజవరానికి చెందిన అబ్బూరి గంగరాజు అనే రైతు నుంచి ఈ మేరకు ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ బూరుగుపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మేలు చేకూర్చేలా కళ్లాల నుంచే ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. మొదటిరోజు 300 బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎ.శ్రీనివాస్, ఎఒ ఎం.విశ్వాసరావు, విఆర్‌ఒ పాపారావు, పిఎసిఎస్ సంకురాత్రి సుబ్బారావు, ఎఎఒ సతీష్, నాగమణి, వాలంటీర్లు పాల్గొన్నారు.

రోగుల జేబులకు చిల్లు

- ప్రయివేటు ల్యాబ్‌ల అడ్డగోలు వసూళ్లు
- ప్రజల భయాన్ని సొమ్ము చేసుకుంటున్న నిర్వాహకులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రయివేటు ల్యాబ్ సెంటర్ల నిర్వాహకులు రోగుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా నెల రోజులుగా విజృంభిస్తున్న విష జ్వరాలు వారికి వరంగా మారాయి. ఒకప్పుడు పల్లెల్లో రోగి నాడి పట్టి కారణమేంటో తెలుసుకునేవారు. రోగి చెప్పిన లక్షణాలను బట్టి మందులిచ్చేవారు. అవి వాడినా ఫలితం కనిపించకపోతే పరీక్షలకు పంపేవారు. కానీ నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ఆర్‌ఎంపి వైద్యులు సైతం ముందుగా పరీక్ష అనే ప్రిఫర్ చేస్తున్నారు. ఫలితాలు వెలువడిన అనంతరమే మందులు రాస్తున్నారు. దీన్నే అవకాశంగా మార్చుకుని కొన్ని ల్యాబ్‌ల నిర్వాహకులు అర్హతలేని టెక్నీషియన్లతో పరీక్షలు చేయిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వైద్యులతో ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం 20 నుంచి 30 శాతం కమీషన్లు ఇస్తూ అడ్డగోలు ఫీజులు గుంజుతున్నారు. మరి కొంతమంది పరీక్షల అనంతరం రిపోర్టులు ఇవ్వకుండానే సెల్‌ఫోన్లకు టెక్స్ట్ మెసేజ్ ని పంపించు అవే రిపోర్టులు అంటూ బిల్లులు వసూలు చేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారుల హెచ్చరికలను సైతం పట్టించు కోవడం లేదు.



ప్రభుత్వాన్నిబంధనలో బేఖాతరు

ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు ఉన్న ల్యాబ్ సెంటర్లు, ఆసుపత్రులు మాత్రమే ల్యాబ్‌లు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేయాలని స్పష్టమైన ఆదేశాలున్నాయి. ఈ ఆదేశాల పూర్తిగా బేఖాతరు చేస్తూ అర్హతలేని వారితో పరీక్షలు చేయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లోని డయాగ్నస్టిక్ సెంటర్లలో మౌలిక వసతులు లేకపోవడం వీరికి కలిసి వస్తోంది. ప్రైవేటు సెంటర్లలో కొద్దిగా అనుభవం ఉన్న టెక్నీషియన్లతోనే నిర్వాహకులు పరీక్షలు చేయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. అర్హతలేని టెక్నీషియన్లతో పరీక్షలు చేయిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా, సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒక డయాగ్నస్టిక్ సెంటర్ ఇచ్చిన రిపోర్టుకు, మరో సెంటర్ ఇచ్చే రిపోర్టుకు తేడా ఉంటోంది. రాజమహేంద్రవరంలో ఇలాంటి సంఘటనలు అనేకం బయటపడ్డా పట్టించుకునేవారు కరువయ్యారు.

అడ్డగోలుగా ఫీజులు

జిల్లాలో అధికారుల అనుమతులతో కేవలం 266 సెంటర్లు మాత్రమే ఉన్నట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఈ సంఖ్య ఐదు రెట్లు ఉంటాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కొక్క ల్యాబ్ లో ఒక విధంగా అదనపు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. రక్తంలో కొవ్వు నిల్వల కోసం చేయించే లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్‌ల విషయంలో ఇష్టం వచ్చిన రీతిలో ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. లిపిడ్ ప్రొఫైల్ టెస్టుకు రూ.500, లివర్ ప్రొఫైల్ పరీక్షకు రూ.500, థైరాయిడ్ ప్రొఫైల్‌కు రూ.600, కిడ్నీ ప్రొఫైల్ రూ.650, బ్లడ్ యూరియా రూ.150, యూరిక్ యాసిడ్ రూ.200, ఎలక్ట్రోలైట్స్ టెస్టుకు రూ.500, టైఫాయిడ్, మలేరియా నిర్ధారణకు రూ.250, మధుమేహ టెస్టు రూ.200, డెంగీ నిర్ధారణకు రూ. 800 నుంచి 1200, బ్లడ్ గ్రూప్ తెలుసుకొనేందుకు రూ.200, కాల్షియం పరీక్షకు రూ.250, కామెర్ల పరీక్షకు రూ.300, హెచ్‌ఐవీ పరీక్షకు రూ.350, హెచ్‌బీ పరీక్ష రూ.100 వరకు వసూలు చేస్తున్నారు. ఒకే డయాగ్నస్టిక్ సెంటర్‌లో వైద్యులకు ఇచ్చే కమీషన్‌ను బట్టి వివిధ రకాల ఫీజులు వసూలు చేస్తున్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

పారదర్శకంగా ధాన్యం సేకరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఖరీఫ్ 2022-23 ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణ పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ కె.మాధవీలత సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్, కొవ్వూరు నుంచి జెసి సంయుక్తంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు జిల్లా, డివిజన్, మండల యంత్రాంగం ధాన్యం సేకరణను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఆర్‌బికెలో గన్ని బ్యాగులు సిద్ధం చేసుకోవాలన్నారు. రైతులకు ఖరీఫ్ సీజన్లో పంట కొనుగోలుపై అవగాహన కోసం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలఅన్నారు. రైతులు పంట రవాణా కోసం సొంతంగా వాహనాలు సమకూర్చుకుంటే ప్రభుత్వం నిర్ణయించిన రవాణా ఖర్చులు వారికే చెల్లిస్తామన్నారు. జెసి శ్రీధర్ మాట్లాడుతూ ధాన్యం సేకరణకు సంబంధించి పూర్తి స్థాయి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని ఆచరణలో పెట్టడానికి చొరవ చూపాలన్నారు. ధాన్యం సేకరణకు సరిపడే గన్ని బ్యాగులు ప్రతి ఆర్‌బికెకు వచ్చే ధాన్యంకు అనుసంధానంగా సిద్ధం చేసుకోవాలన్నారు. రొటేషన్ పద్ధతిలో వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హమాలీ ఛార్జీలు, సరుకు రవాణా చార్జీలు ధరలను హేతుబద్ధంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ధాన్యం కొనుగోలు జరిగిన 21 రోజుల్లో చెల్లింపులపై స్పష్టత ఉందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, ఆర్‌డిఒలు ఎస్.మల్లి బాబు, ఎ.చైత్రవర్షిణి, డిఎస్ఒ పి.ప్రసాదరావు, డిఎం(సిఎస్) ఆర్.తనూజా, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, డిపిఒ పి.జగదంబ సహాయ మేనేజర్ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

11నుంచి రాష్ట్ర స్థాయి 'రెవెన్యూ' క్రీడలు

ప్రజాశక్తి - రాజమహేంద్రరం

రాష్ట్ర స్థాయి రెవెన్యూ క్రీడలు 11, 12, 13 తేదీల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరుగుతాయని కలెక్టర్ కె.మాధవీలత తెలిపారు. జిల్లా నుంచి 75 మంది వివిధ క్రీడల్లో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో పరమేసు బయోటెక్ ప్రయివేట్ లిమిటెడ్ ప్రొప్రైటర్ ఎ.ఆనంద్ స్వరూప్ క్రీడాకారులకు సమకూర్చిన కిట్లను కలెక్టర్ రెవెన్యూ క్రీడాకారులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించి జిల్లాకు పేరు తేవాలన్నారు. ఆనంద్ స్వరూప్ స్వచ్ఛందంగా రూ.1.50 లక్షల ఖరీదు చేసి క్రీడా పరికరాలను అందించారన్నారు. కంపెనీలు సమాజ బాధ్యత సమాజ శ్రేయస్సు, క్రీడా పోటీలకు చేయూత నివ్వడం ద్వారా మరికొందరికి స్ఫూర్తిగా నిలవాలని పేర్కొన్నారు. జిల్లాలో కొత్తగా ఏర్పడిన రెవెన్యూ శాఖ అధ్యక్షులు బి. బాపిరాజు మాట్లాడుతూ క్రికెట్, వాలీబాల్, టెన్నిస్, కబడ్డీ, స్విమ్మింగ్, త్రో బాల్ తదితర క్రీడల్లో 75 మంది జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఒ జి.భీమారావు, ఉద్యోగులు గోపిచంద్, సురేష్‌బాబు, సిసి గంగాధర్, కంపెనీ యజమాని ఆనంద్ స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

ఆశాల బ్యాంక్ స్టేట్‌మెంట్ల తనిఖీ సరికాదు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం

ఆశా వర్కర్ల బ్యాంక్ స్టేట్‌మెంట్లు ఇమ్మని వైద్య ఆరోగ్య శాఖ జిల్లా అధికారులు అడగడం సరికాదని ఆశావర్కర్ల యూనియన్ జిల్లా నాయకురాలు వెంకటలక్ష్మి అన్నారు. రాజమండ్రి అర్బన్ ఆశా వర్కర్లను కాకినాడ జిల్లా డిపిఎంయు డాక్టర్ శ్రీనివాస్, రాజమండ్రి డిపిఎంయు డాక్టర్ అభిషేక్, ఆశా వర్కర్లు అందరూ బ్యాంక్ అకౌంట్‌లు చెక్ చేయాలంటూ తరచూ వేధింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. అధికారుల మధ్య ఏవైనా గొడవలుంటే వారు చూసుకోవాలని, వీటిలోకి ఆశా వర్కర్లను మధ్యలోకి లాగడం తగదన్నారు. కొంతమంది ఆశాలకు 16నెలలుగా వేతనాలు పడకపోయినా పట్టించుకోవట్లేదన్నారు. గురువారం డిపిఎంయుని కలిసి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, బ్యాంకు స్టేట్‌మెంట్లు ఇవ్వాలని కోరడం మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.దుర్గ, ఎం.హవీల, సునీత, పి.దుర్గ, జయ, లక్ష్మిదుర్గ, జ్యోతి, శ్యామల, శేషారత్నం, రూప, లోకేశ్వరి, రత్నకుమారి పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న అశాలు

12న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 15 కోర్టుల్లో 12న జాతీయ లోక్ అదాలత్ (వర్చువల్, హైబ్రిడ్) విధానంలో) నిర్వహిస్తామని తూర్పుగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.వెంకటజ్యోతిర్మయి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ లోక్‌అదాలత్‌ను నిర్వహిస్తామన్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం, అనపర్తి, కాకినాడ జిల్లాలోని కాకినాడ, పిఠాపురం, పెద్దాపురం, తుని, ప్రత్తిపాడు, కోనసీమ జిల్లాలో అమలాపురం, రామచంద్రపురం, రాజోలు, ఆలమూరు, ముమ్మిడివరం, కొత్తపేటలో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంపచోడవరం, అడ్డతీగల కోర్టుల్లో ఈ లోక్‌అదాలత్‌లు జరుగుతాయన్నారు. సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు, రాజీ పడ్డదగ్గ సివిల్, క్రిమినల్ కేసులు ప్రీ-లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. దీన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూషకుమారి కోరారు.

సర్వేరాళ్ల తనిఖీ

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

జగనన్న భూహక్కు, భూ రక్ష కార్యక్రమంలో భాగంగా చిడిపి గ్రామంలో రీ సర్వే చేసి వేసిన సర్వే రాళ్లను జెసి సిహెచ్.శ్రీధర్ గురువారం పరిశీలించారు. ఆయన వెంట ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, డిఎస్‌ఎల్ఒ పి.లక్ష్మణరావు, తహశీల్దార్ బి.నాగరాజు నాయక్, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

వృద్ధుడి అదృశ్యం

ప్రజాశక్తి - నిడదవోలు

సమిశ్రగూడెంలో వద్ధుడి అదశ్యంపై కేసు నమోదైంది. సమిశ్రగూడెం అరుంధతీ పేటకు చెందిన ముప్పిడి ముత్యాలు(64) అక్టోబర్ 4న ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. అప్పటి నుంచి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు గాలించినా ఫలితం లేకపోవడంతో కుమారుడు ముప్పిడి నాగేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశామని, వద్ధుడి ఆచూకి తెలిస్తే 08813-221213, 94407 96661 నెంబర్లుకు ఫోన్ చేయాలని పోలీసులు పేర్కొన్నారు.

సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కెవికె.దుర్గారావు అధ్యక్షతన వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. సంక్షేమ కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించారు. వాలంటీర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ ఉమాశర్మ, డి.గంగాధర్, గోపాల్, పంచాయతీ కార్యదర్శి ఎం.రాణి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



తెలుగు సాహిత్య పిపాసకుడు బ్రౌన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

తెలుగు వారే భాషను, సంస్కృతిని , నాగరికతను, మర్చిపోతున్న తరుణంలో తెలుగు సాహిత్యానికి జీవకర్రగా నిలిచినవాడు సిపి బ్రౌన్ అని రిటైర్డ్ గౌతమి లైబ్రేరియన్ సన్నిధానం నరసింహశర్మ అన్నారు. స్థానిక భువనవిజయం మందిరంలో కళా గౌతమి తెలుగు సారస్వత పరిషత్ నిర్వహించిన బ్రౌన్ 225 జయంతి వేడుకల్లో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు . ఆయన మాట్లాడుతూ తాటి ఆకులతో శిథిలమై, కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న పెక్కు తెలుగు కావ్యాలు, కాలగర్భంలో కలిసిపోకుండా పునర్ధరించిన ఘనుడు బ్రౌన్ అని తెలిపారు. అయోధ్య పురం కృష్ణారెడ్డి సహాయకుడిగా 2106 గ్రంథాలను పరిష్కరించి ప్రచురించాడని తెలిపారు. వేమన, నన్నయ్య, తిక్కన్న, గౌరన్న, శ్రీనాథుడు, పోతన, అల్లసాని, రామరాజ భూషణం లాంటి కవుల కావ్యాలను పరిష్కరించిన సాహితీ పిపాసికుడుగా అభివర్ణించారు. సభను ప్రారంభించిన కళాబందు తుమ్మిడి రామకుమార్ మాట్లాడుతూ అడిగిన వారికి కాదనకుండా దాన గుణం కలిగిన మహోన్నత వ్యక్తి సిపి బ్రౌన్ అని అన్నారు. వికలాంగులను, పేదవారిని చేరదీసిన మానవతావాది అని తెలిపారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీమతి జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ 36 ఏళ్ళు మనదేశంలో ఉద్యోగం చేసి, రూ.60 వేల అప్పు చేసి వేలాది తెలుగు గ్రంథాలను పండితులతో పరిష్కరించిన సాహితీ ప్రేమికుడు సిపి బ్రౌన్ అని కొనియాడారు. తెలుగు భాష ఉన్నంతవరకు ఆయన సేవలు మరువలేమని తెలిపారు. ఈ సభ అధ్యక్షత డాక్టర్ బివిఎస్.మూర్తి వహించగా, సభలో ప్రసంగించిన మరో వక్త అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తెరపట్ల సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగు భాషకు ఉన్న సౌలభ్యాన్ని, మాధుర్యాన్ని, తాత్వికతను, జీవితపు సారాన్ని గుర్తించి, ఆస్వాదించిన వాడు, సిపి బ్రౌన్ అని అన్నారు . తెలుగు జాతికి దేవుడు ఇచ్చిన బహుమతి బ్రౌన్ అని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ పివిబి సంజీవరావు మాట్లాడుతూ తెలుగు కోసం ఆక్రోషించి, మదనపడి, కృషి చేసిన వాడు సిపి బ్రౌన్ అని, అటువంటి వ్యక్తి తెలుగు సాహిత్యంలో భూతద్దంతో పెట్టి వెతికిన దొరకడని తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న తరపట్ల సత్యనారాయణ

ఎల్‌సిడిసిపై వైద్య సిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఎలొసిడిసి(లెప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్)పై ఉండ్రాజవరం పిహెచ్‌సిలో ఎఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి, సిహెచ్‌ఒలు, హెల్త్ అసిస్టెంట్లు, సూపర్‌వైజర్లు, ఆశాలకు వైద్యాధికారి డాక్టర్ ఆర్.ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి డిసెంబర్ 5వరకూ ఈ సర్వేజరుగుతుందన్నారు. కుష్టు వ్యాధి అనుమానిత లక్షణాలు గల వారిని గుర్తించి, నిర్ధారణ పరీక్షలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో ఆశాలు స్థానిక వాలంటీర్లతో కలిసి ఈ సర్వేచేయాలన్నారు.

గైట్‌లో ఐక్యూ చిత్ర యూనిట్ సందడి

ప్రజాశక్తి - రాజానగరం

గైట్ ఇంజినీరింగ్ కళాశాలలో 'ఐ క్యూ' చిత్ర యూనిట్ సందడి చేసింది. కె.లక్ష్మీపతి సమర్పణలో కెఎల్‌పి మూవీస్ బ్యానర్‌పై దీన్ని నిర్మించారు. ఈ టీమ్ ప్రమోషనల్ టూర్‌లో భాగంగా గైట్ కళాశాలను సందర్శించింది. ముఖ్య అతిథిగా పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప హాజరయ్యారు. నిర్మాత లక్ష్మీపతి, రచయిత పాలూరి ఘటికచలం, డైరెక్టర్ జిఎల్‌బి.శ్రీనివాస్ పాల్గొని ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. మొదటి రెండు పాటలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ చినరాజప్ప మాట్లాడుతూ ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కో-డైరెక్టర్ దివాకర్, కథానాయిక పల్లవి, ట్రాన్సీ ,సహనటులు గీతా సింగ్, మాళవిక, పద్మిని, మేనేజర్ శీలం శ్రీనివాస్, గైట్ కాలేజ్ ప్రిన్సిపల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ద్వారా పౌష్టికాహారం

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలో 54 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నామని హోం శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. గురువారం చాగల్లు, బ్రాహణగూడెం గ్రామాల్లో రూ.32 లక్షలతో నిర్మించే అంగన్‌వాడీ కేంద్రాలకు మంత్రి శంకు స్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యం కోసం అంగన్‌వాడీల్లో వివిధ సేవలు అందిస్తున్నామన్నారు. మండలంలో 344 గర్భిణులకు, 343 మంది బాలింతలకు మొత్తం 685 మందికి పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. ఆరేళ్లలోపు పిల్లలు 3,542 మంది ఉన్నారన్నారు. ప్రీ స్కూల్‌లో చదివే పిల్లలు 840 మంది ఉన్నారన్నారు. 6 నెలల నుంచి 3 ఏళ్ల పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టా వీరాస్వామీ, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, గండ్రోతు సురేంద్ర, జె.ఏడుకొండలు, జె.రామచంద్రరావు, సర్పంచులు, తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు, ఎంపిడిఒ బి.రాంప్రసాద్, సిడిపిఒ, ఆశావర్కర్ తదితరులు పాల్గొన్నారు.

గిరిధరరావు మృతికి సంతాపం

ప్రజాశక్తి - పెరవలి

ఖండవల్లిలోని సర్వోదయ విద్యా నికేతన్ అధినేత, ప్రజా నాట్యమండలి గాయకులు సైపురెడ్డి బాబ్జి కుమారుడు సైపురెడి గిరిధరరావు మతికి సిపిఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. గురువారం సిపిఐ నాయకులు టి.అప్పలస్వామి,పంతం నాగేశ్వరరావు లతో కలిసి ఖండవల్లిలో బాబ్జీని అతని కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

చీకట్ల కుటుంబానికి చందన పరామర్శ

ప్రజాశక్తి - కడియం

మాతృవియోగంతో బాధపడుతున్న కడియపులంకకు చెందిన వైసిపి కార్యకర్త చీకట్ల మాచరయ్య కుటుంబాన్ని వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ గురువారం పరామర్శించారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట వైసిపి మండల అధ్యక్షులు సతీష్ చంద్ర స్టాలిన్, మండల వ్యవసాయ ఛైర్మన్ ఈలి గోపాలం, తాడాల చక్రవర్తి, వూటుకూరి గోవిందరాజు, బోడపాటి సత్యనారయణ, మండేల శ్రీధర్, ఎల్లే వీర్రాజు, రాంబాబు, బొచ్చే సందీప్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని పాలంగిలో రూ.16 లక్షలతో నిర్మించే అంగన్‌వాడీ కేంద్రానికి సర్పంచ్ బొక్కా శ్రీనివాస్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి కేంద్రాని త్వరలో అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాలాటి శరత్, సిడిపిఒ ఎం.శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఎమ్‌డి.హసన్‌జానీ, సూపర్‌వైజర్ డి.విజయ్‌కుమారి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేలం కాలపరిమితి మూడేళ్లకు కుదించాలి

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని రంపయర్రంపాలెంలో దేవాదాయ ధర్మదాయ శాఖ చట్టం ప్రకారం భూముల లీజు పరిమితి మూడేళ్లకే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు. గురువారం రంపయర్రంపాలెం సుందరమ్మ సత్రం ట్రస్ట్ భూముల వేలం కోసం ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఈ సత్రం భూములను భూస్వాములే అనుభవిస్తున్నారన్నారు. సత్రం భూములు ఆరు ఏళ్ల లీజు ప్రతిపాదన వెంటనే విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

పాము కాటుకు వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నిడదవోలు

పాముకాటుకు వ్యక్తి మృతి చెందిన ఘటన నిడదవోలులో చోటు చేసుకుంది. గోపవరానికి చెందిన రాపాక విష్ణు(52) ఎనిమిదేళ్ల నుంచి నిడదవోలు పట్టణానికి చెందిన వాసవి ఆయిల్ మర్చంట్స్‌లో జట్టుకూలీగా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి షాపులో పనిచేస్తుండగా పాము కాటుకు గురయ్యాడు. వెంటనే విష్ణుని ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. ఆయన భార్య రాపాక అక్కమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మొదటి తరగతి నుంచి 8వ తరగతి వరకు సెమిస్టర్ -2 పాఠ్య పుస్తకాలను అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలకు పంపిణీ చేసినట్లు ఎంఇఒ పివిఎస్.నాగరాజు గురువారం తెలిపారు. ఉండ్రాజవరం ఎంఆర్‌సి నుంచి ఆయా పాఠశాలకు పంపిణీ చేశారు. డిసెంబరు 1 నుంచి రెండవ సెమిస్టర్ బోధన మొదలవుతుందని ఎంఇఒ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఉండ్రాజవరంలో అన్నదానం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

సుధీంద్రబాబు ఆరాధన మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం అన్నదానం నిర్వహిస్తామని శ్రీమంత్ సుధీంద్ర బాబు ధార్మిక ట్రస్ట్ సభ్యులు తెలిపారు. తణుకు ఉండ్రాజవరం రహదారిపై, పెట్రోల్ బంకు వద్ద ఉన్న సుధీంద్రబాబు ఆశ్రమంలో ఉదయం 11 గంటలకు అన్నదానం ప్రారంభమవుతుందని తెలిపారు.

నేడు కొవ్వూరులో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

కొవ్వూరు పట్టణంలో శుక్రవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభం కానుందని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీకాంత్ తెలిపారు. హోం మంత్రి తానేటి వనిత ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అధికారులందరూ ఆయా శాఖలకు సంబంధించిన పూర్తి వివరాలను ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

రైతులకు అందుబాటులో ఆర్‌బికె సిబ్బంది

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలంలోని ఆర్‌బికెల్లో సిబ్బంది ఆయా కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ రైతులకు అందుబాటులో ఉంటారిని తహశీల్దార్ ఎం.రామకృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. వాతావరణ పరిస్థితులు చూసుకొని ధాన్యాన్ని కోయాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తహశీల్దార్ సూచించారు .

ముక్కామలలో వైద్యశిబిరం

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని ముక్కామల కమ్మ కమ్యూనిటీ హాల్లో నూతన ఫ్యామిలీ ఫిజీషియన్‌లో భాగంగా మెడికల్ క్యాంప్ గురువారం నిర్వహించారు. ఈ విధానం ద్వారా కుటుంబంలో మంచానికే పరిమితమైన రోగులను సందర్శించి వారికి అవసరమయ్యే వైద్య సేవలు అందుబాటులోకి తేవడమే నూతన ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం లక్ష్యమని హెల్త్ సూపర్ వైజర్ వెంకటపతి అన్నారు. బిపి, మధుమేహం, గర్భిణులు, బాలింతలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎహెచ్.విజయ్‌కుమార్, జి.సాయికష్ణ, డిఇఒ మనోజ్, ఎఎన్‌ఎం శాంతి, ఎంఎల్‌పిలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలో ఆర్‌బికెల వద్ద ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు రైతులకు సూచించారు. చాగల్లు ఆర్‌బికె వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళారుల వ్యవస్థను నిర్మూలించేందుకు, రైతులకు మద్దతు ధరను కల్పించేందుకు ఆర్‌బికెల వద్ద ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ ఏడాది నేరుగా రైతులు రైస్ మిల్లర్లకు ధాన్యాన్ని అమ్ముకునే అవకాశం కల్పించిందన్నారు. ధాన్యాన్ని ఆర్‌బికెల వద్ద పరీక్షించి నాణ్యతను బట్టి కొనుగోలుకు సిఫార్సు చేస్తారని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఎగుమతి క్వింటాలకు రూ.25 ప్రభుత్వం పిఎసిఎస్‌ల ద్వారా అందిస్తుందన్నారు. ధాన్యం సంచులు కూడా రైస్ మిల్ ద్వారా అందజేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ బి.రాంప్రసాద్ వ్యవసాయ శాఖ అధికారి కె.వేణుగోపాల్, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

'వల్లభస్వామి'కి రూ.14.44 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలోని శ్రీ శృంగార వల్లభ స్వామి ఆలయ హుండీల లెక్కింపు ద్వారా రూ.14 లక్షల 44 వేల ఆదాయం లభించిందని ఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు. గురువారం దేవాదాయ ధర్మాదాయ శాఖ నియమించిన అధికారి సమక్షంలో 62 రోజులకు సంబంధించి ఆలయ హుండీలను తెరిచి లెక్కింపు జరిపామన్నారు. అన్నదానం హుండీలను లెక్కించగా రూ.2,02,347 ఆదాయం సమకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మరిడమ్మ దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామ్మోహన్‌రావు, ఎంపిటిసి కుంచే బుచ్చిరాజు, కర్రి జగదీష్,

కార్మికులకు పోస్టాఫీసులో ప్రమాద బీమా పథకం

ప్రజాశక్తి - పెద్దాపురం

పోస్టాఫీస్‌లో రూ.399 కట్టడం ద్వారా రూ.10 లక్షలు ప్రమాద బీమా లభించే పథకంలో కార్మికులందరూ చేరాలని సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చింతల సత్యనారాయణ మాట్లాడుతూ చనిపోయిన వారికి చదువుకునే పిల్లలు ఉంటే వారి చదువుల నిమిత్తం మరో రూ.లక్ష అందజేస్తామన్నారు. వైద్యం నిమిత్తం ఆసుపత్రిలో చేరితే రోజుకు రూ.వెయ్యి చొప్పున 10 రోజులపాటు రూ.10 వేలు ఇస్తారన్నారు. ఈ పథకాన్ని కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు వామపక్షాల నిరసన

ప్రజాశక్తి-ఏలేశ్వరం

మోడీ విశాఖ పర్యటన నిరసిస్తూ ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్లో శుక్రవారం నిరసన చేపడుతున్నట్లు వామపక్ష నాయకులు తెలిపారు. స్థానిక లిబరేషన్ కార్యాలయంలో జరిగిన వామపక్ష నాయకుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ మోడీ రాష్ట్రానికి ఇచ్చిన హామీలను తుంగలోకి తొక్కడమే కాక విశాఖ స్టీల్ ప్లాంట్ ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడానికి చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ నిర్వహించే నిరసనలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ కేంద్ర కార్యవర్గ సభ్యులు బుగతా బంగార్రాజు, జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జున్‌రావు, సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు, సిపిఐ నాయకుడు కట్టా సత్యనారాయణ, క్వారీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కుప్పుల నాగభూషణం ఉన్నారు.

వికలాంగులకు అన్నదానం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరానికి చెందిన ప్రముఖ న్యాయవాది చిట్టంశెట్టి పుల్లయ్య, నాగమల్లేశ్వరి దంపతులు స్థానిక భవిత పాఠశాలలో వికలాంగులకు గురువారం అన్నదానం నిర్వహించారు. అనంతరం వారికి ఆట వస్తువులు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎడివి.ప్రసాద్, న్యాయవాది మూది నారాయణస్వామి, ఉడతల రమణారావు, యర్రా గణేష్ పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆరుద్రకు ఆపన్నహస్తం

ప్రజాశక్తి-కాకినాడ

కుమార్తెకు తీవ్ర అనారోగ్యం, వైద్యానికి ఎన్నో అడ్డంకులతో సతమతం అవుతున్న బి.ఆరుద్రకు రాష్ట్ర ప్రభుత్వం ఆపన్నహస్తం అందించింది. గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆరుద్రకు ఎపి మారిటైం బోర్డులో డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్‌గా కాంట్రాక్టు నియామకానికి సంబంధించిన పత్రాలను అందజేశారు. ఆరుద్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ డా. కతికా శుక్లాకు ధన్యవాదాలు తెలిపారు. 2019లో వార్డు సంక్షేమ కార్యదర్శి ఉద్యోగానికి కాల్ లెటర్ వచ్చినా అమ్మాయిని చూసుకునేందుకు ఎవరూ లేక ఆ ఉద్యోగాన్ని వదులుకున్నట్లు తెలిపారు. ఇప్పుడు తమ రోజువారీ జీవితానికి ఉపయోగపడేలా ఉపాధికి భరోసా కల్పిస్తూ ఉద్యోగం లభించినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు పాల్గొన్నారు.



రమణ ను సత్కరిస్తున్న వెంకటేశ్వర డిగ్రీ కళాశాల సిబ్బంది

ఆదర్శ రైతుల సంఘం అధ్యక్షునికి సన్మానం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం పట్టణంలో స్థానిక వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ కెవిఆర్ఎన్ నరసింహరావు ఆధ్వర్యంలో గురువారం ఆదర్శ రైతుల సంఘము అధ్యక్షులు అప్పారి వెంకటరమణను ఘనంగా సత్కరించారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు ఇంటెన్షిప్ లో భాగంగా సేంద్రీయ వ్యవసాయం, వానపాముల తయారీ, అధిక దిగుబడి కి మందుల వాడకం తదితర అంశాలపై జనుపల్లి, నల్లమిల్లి తదితర గ్రామాల్లోని రైతు భరోసా, సచివాలయ కేంద్రాల వద్ద అలాగే కిమ్స్ కళాశాల ,వైద్యశాల, ఏరియా, ప్రభుత్వ వైద్యశాల, వివిధ వాటర్ ప్లాంట్ల వద్ద శిక్షణ తరగతులకు హాజరయ్యారన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు విద్యార్థులు కు పలు అంశాలపై శిక్షణ అందించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.ధర్మప్రసాద్, ప్రిన్సిపల్ కె. మనోహర్, కె.శ్రావణ్ దిలీప్, కరాటం ప్రవీణ్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మంత్రి విశ్వరూప్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైసిపి నాయకులు

మంత్రి విశ్వరూప్‌నకు నాయకుల పరామర్శ

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

ముంబైలో గుండె శస్త్ర చికిత్స చేయించుకుని హైదరాబాద్ లో ఆయన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మంత్రి వినిపె విశ్వరూప్‌ను మండలానికి చెందిన వైసిపి నాయకులు బీర బాలరాజు, దారా వరప్రసాద్, కుసుమే శ్రీను, కమిడి అశోక్‌లు గురువారం పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. **ఐ.పోలవరం** ముంబైలో చికిత్స పొంది హైదరాబాద్ లో ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న మంత్రి విశ్వరూపును గురువారం ఐ.పోలవరం మాల మహానాడు నాయకులు మట్టా గగన వీరుడు, కమిడి గంగాధర్, బొంతు శ్రీరాములు, కాశి రవికుమార్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య గురించి అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులకు సామాజిక బాధ్యతపై శిక్షణ

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

'భారతదేశానికి భవిష్యత్తులో ఎలాంటి సేవలు అందించాలి' అనే అంశంపై తిరుపతి పద్మావతి యూనివర్సిటీకి చెందిన విద్యార్థులకు రెండు రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని గురువారం స్థానిక విస్తరణ శిక్షణ కేంద్రంలో ప్రారంభించారు. ఈ శిక్షణను శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్, డిప్యూటీ సిఇఒ జె.వేణుగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు విస్తరణ శిక్షణ కేంద్రాలు ఉండగా వాటిలో ఉత్తమ శిక్షణను అందించే కేంద్రంగా సామర్లకోట శిక్షణ కేంద్రాన్ని ఎంపిక చేసి తిరుపతి యూనివర్సిటీ విద్యార్థులను 65 మంది విద్యార్థినిలను ఎంపిక చేసి రెండు రోజుల శిక్షణకు పంపించినట్టు చెప్పారు. ఎపిఎస్ఆర్‌టి డైరెక్టర్ ఉత్తర్వుల ప్రకారం సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు అనే అంశంపై ఫైనల్ ఇయర్ విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నట్టు చెప్పారు. వీరిలో ఐఎఎస్‌కు సిద్ధపడుతున్న విద్యార్థులు ఉన్నందున వారు పోటీ పరీక్షలకు ఎలా సిద్ధపడాలని అంశాలపై వివరించారు. ఈ శిక్షణలో గెజిట్ ఫ్యాకల్టీ శ్రీదేవి, ఫ్యాకల్టీలు నిహారిక, ఎంఎస్ఎన్.రెడ్డి, కాజా మొహిద్దీన్ పాల్గొని పలు అంశాలపై శిక్షణను ఇచ్చారు.



శిక్షణ ఇస్తున్న ఫ్యాకల్టీ శ్రీదేవి

ఎంఎల్‌ఎ ఎదుటే వైసిపి నేతల బాహాబాహీ

ప్రజాశక్తి-యు. కొత్తపల్లి

వైసిపి క్యాడర్‌లో వర్గపోరు ఒక్కసారిగా గుప్పుమంది. ఎంఎల్‌ఎ ఎదుటే వైసిపి నాయకులు నువ్వెంత అంటే నువ్వెంత అని కొట్లాటకు దిగారు. కొత్తపల్లి ఊర చెరువు సెంటర్‌లో నూతనంగా నిర్మించిన విశ్రాంతి భవనాన్ని ప్రారంభించడానికి గురువారం పిఠాపురం ఎంఎల్‌ఎ పెండెం దొరబాబు ముఖ్య అతిజగా హాజరై నూతన విశ్రాంతి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి సర్పంచ్ వర్గం, వైస్ ఎంపిపి మాదిరెడ్డి దొరబాబు వర్గానికి చెందిన వారు ఎంఎల్‌ఎ ఎదుటే దూషించుకున్నారు. ఇరు వర్గాలకూ సర్ది చెప్పాల్సిన ఎంఎల్‌ఎ అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో గొడవ ముదరడంతో ఒక్కరిని ఒకరు కొట్టుకునే స్థాయికి చేరింది. స్థానిక నాయకులు, పోలీసులు జోక్యం చేసుకుని సర్ది చెప్పారు.



దూషించుకుంటున్న వైసిపి నాయకులు

చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి- పెద్దాపురం

విద్యార్థి దశ నుండే వినియోగదారుల చట్టాలపై అవగాహన పెంచుకోవాలని వినియోగదారుల సంఘం అధ్యక్షులు బల్లమూడి సూర్యనారాయణ మూర్తి అన్నారు. గురువారం స్థానిక ట్రినిటీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించిన వినియోగదారుల చట్టం-2019పై అవగాహన సదస్సులో ఆయన వినియోగదారుల చట్టాలకు సంబంధించిన అన్ని అంశాలపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల చట్టంపై విద్యార్థుల్లో అవగాహన పెంచేందుకు ఈ నెల 18న వినియోగదారుల చట్టం-2019పై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పోటీలకు సంబంధించిన సమాచార పత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సదస్సులో స్కూల్ ప్రిన్సిపల్ కె.వేణుగోపాల్, సంఘ కార్యదర్శి ఎం.భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో అలసత్వం తగదు

ప్రజాశక్తి-గండేపల్లి

అలసత్వం చేయకుండా రైతుల వద్ద ధాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయాలని పెద్దాపురం ఆర్‌డిఒ సీతారామారావు అధికారులకు సూచించారు. గండేపల్లి మండలం జెడ్.రాగంపేట రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎక్కడా ఇబ్బందులు పడకుండా కళ్లాల వద్దకు వెళ్లి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలోనూ సచివాలయ సిబ్బంది అధికారులు అందుబాటులో ఉంటూ రైతుల సమాచారం తీసుకుని ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఎక్కడైనా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీవో సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ధాన్యం కొనుగోలును ప్రారంభించాలి

ప్రజాశక్తి- ఆత్రేయపురం

అధికారులంతా సమన్వయంతో పనిచేసే నేరుగా రైతు వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర ధ్యాన్ చంద్ అన్నారు గురువారం ఆత్రేయపురం రైతు భరోసా కేంద్రం లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రారంభించాలనీ, అందుకు అవసరమైన గోనె సంచులు సరఫరా కూడా జరిగిందనీ, ధాన్యం కొనుగోలులో సాంకేతిక సమస్యలు వస్తే మా జిల్లా సివిల్ సప్లైస్ అధికారిని సంప్రదించాలని అన్నారు. దళారుల చేతిలో ఇబ్బంది పడకుండా రైతులందరూ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని అన్నారు. ఆయన వెంట ఎంపిడిఒ నాతి బుజ్జి, మండల వ్యవసాయ అధికారి పట్టాభి రామయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భవానీ, పంచాయతీ కార్యదర్శి కష్ణ, సచివాలయ వ్యవసాయ సిబ్బంది,రైతులు ఉన్నారు

నిబంధనలు పాటించాలి

అమలాపురం ధాన్యం కొనుగోలు ధాన్యం సేకరణలో ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు ప్రకారం చేపట్టాలని అమలాపురం ఆర్‌డిఒ ఎన్ఎస్‌బికె.వసంతరాయుడు తెలిపారు. గురువారం అమలాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిఎం సివిల్ సప్లై కె.తులసితో కలిసి ఆర్‌డిఒ డివిజన్లోని తహశీల్దారులు, వ్యవసాయ అధికారులు, రైస్ మిల్ అసోసియేషన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు సేకరణ పై సమావేశం నిర్వహించారు. ఆర్‌డిఒ మాట్లాడుతూ ధాన్యం సేకరణ కార్యక్రమం పటిష్టంగా చేపట్టే విధంగా కల్లా ల వద్దనే కొనుగోలు జరిగే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిపై అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. రైతులకు మద్దతు ధర లభించడం కోసం ప్రభుత్వం ఎప్పటికప్పుడు నూతన నియమాలు, విధానాలను అవలంబిస్తుందన్నారు. ధాన్యం సేకరణలో రైస్ మిల్లర్లు, ధాన్యం కొనుగోలు చేసే దళారులకు ఎటువంటి ప్రమేయం లేకుండా రైతు సహాయకులను కస్టోడియం ఆఫీసర్లగా ఏర్పాటు చేశామని ఆర్‌డిఒ తెలిపారు.



ఆత్రేయపురం ఆర్‌బికెలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జెసి

ఆర్‌డిఒకు నాయకుల వినతి

రామచంద్రపురం తొలకరి పంటను వెంటనే కొనుగోలు చేయాలని కోరుతూ పలువురు నాయకులు రామచంద్రపురం ఆర్‌డిఒకు గురువారం వినతిపత్రం అందజేశారు. రైతులు పండించిన పంట తేమశాతం పరిశీలించి ఆ ధాన్యాన్ని తీసుకుని, అక్కడే తూకం జరిపించి ఆర్‌బికె సిబ్బందే గోనె సంచులు, రవాణా చేసే లారీ రైస్ మిల్‌కు పంపేది వారే నిర్ణయించి సదరు రైతుకు రశీదు ఇస్తారని చెబుతున్నారనీ నాయకులు అన్నారు. కాని కోతలు మొదలుపెట్టి 15 రోజులైనా నియోజకవర్గంలో ఒక్క ఆర్‌బికెలో ఏ విధమైన సిబ్బంది లేరన్నారు. సంబంధిత అధికారులు వెంటనే గ్రామాల్లో పర్యటించి వాస్తవాలు తెలుసుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం, వామపక్షాల నాయకులు చీకట్ల వెంకటేశ్వరరావు, గరిగిపాటి సూర్య నారాయణ మూర్తి, కొమరిన వీర్రాజు , రైతు అధ్యక్షులు బలుసు శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **మండపేట** రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఎఐసిసి సభ్యులు కామన ప్రభాకరరావు ప్రభుత్వం డిమాండ్ చేశారు. గురువారం అమలాపురంలోని జిల్లా కేంద్రంలోని సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ టి.తులసికి మాజీ ఎంఎల్‌సి గిడుగు రుద్రరాజు, పిసిసి అధ్యక్షులు గంగా గౌతం కలిసి వినతిపత్రం అందించారు.



స్వాధీనం చేసుకున్న పిడిఎస్ బియ్యంతో విజిలెన్స్ అధికారులు

7 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-కాజులూరు

ఏడు టన్నుల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని రాజమహేంద్రవరం విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. వివరాలు ఇవి.. గురువారం గొల్లపాలెంలో గల పాడుబడ్డ రైస్ మిల్లులో బియ్యం నిల్వలు ఉన్నాయని సమాచారం తెలియడటంతో విజిలెన్స్, మండల సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్ పై దాడి చేశారు. అక్కడ ఏడు టన్నుల రెండు వందల కేజీల బియ్యం ఉన్నాయని వాటిని స్వాధీనం చేసుకుని ఎంఎల్ఎస్ పాయింట్లలో ఉంచాలని అధికారులను ఆదేశించామని విజిలెన్స్ సిఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు.నిల్వ ఉంచిన వారిని గుర్తించి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశామన్నారు. ఈ దాడిలో విజిలెన్స్ ఎఐ భార్గవ్, మహేష్, విజిలెన్స్ సిబ్బంది లోవకుమార్, మండల సివిల్ సప్లైస్ అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు .

In The Court Of The IVth Additional Junior Civil Judge :: Kakinada
I.A.No. 7/2022, O.S.No. 4/2022
O.S.No. 4/2022

Between:
Manugula Srinivas ...*Plaintiff*
AND
1) Deyyala Annavaram
2) Deyyala Harish
...*Defendants*

TO:
1) Deyyala Annavaram, S/o. Apparao, Age 60 Years, Pvt. Employee, R/o. D.No. 10-231, Satya Durga Nagar, Turangi Kakinada.
2) Deyyala Harish, S/o. Annavaram, Age 31 Years, Pvt. Employee, R/o. D.No. 10-231, Satya Durga Nagar, Turangi Kakinada.

పై నెంబరు దావాలో ప్రతివాద్లు అయిన మీరు వాది వద్ద తీసుకున్న బాకీ వసూలు నిమిత్తం వాది మీపై కోర్టులో దావా వేసియున్నారు. మీయొక్క ఆస్తిపై ఐ.ఎ.నెం.7/2022 Attachment సమన్లు ఇచ్చియున్నారు. ఐ.ఎ.నెం.7/2022లోను, ఓ.ఎస్.నెం.4/2022లోను మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను మీరు ఆ సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ఆర్డరు వేసినారు. కావున మీరు **ది.25-11-2022వ తేదీన పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, వకీలు గారి ద్వారా గాని ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
ఎం.ఆర్.షరీఫ్,
పి.సతీష్ కుమార్, అడ్వకేట్స్,
కాకినాడ. సెల్: 95531 53355

సచివాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి - తాళ్లరేవు

గ్రామాల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. తాళ్లరేవు మండలం జి.వేమవరం పంచాయతీ పరిధిలో రూ.40 లక్షల నిధులతో నిర్మించిన సచివాలయ భవనాన్ని ఎంఎల్‌ఎ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పుణ్యమంతుల సూరిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఎల్‌ఎ మాట్లాడారు. సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, జెడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, ఎంపిటిసి యర్రంనీడి అప్పారావు, వైసిపి మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు గోవింద్ కుమార్, రాయుడు గంగాధర్, రాష్ట్ర నాయకులు దున్నా జనార్ధనరావు, కుడుపూడి శివన్నారాయణ, స్థానిక ఉపసర్పంచ్ మట్ట లింగమూర్తి, గండి రామాంజనేయులు, కడియాల శ్రీరాములు, దుర్గాదేవి, శ్రీపాదం శ్రీనివాస్, ఎంపిడిఒ ఎం.అనుపమ, పంచాయతీ కార్యదర్శి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పెద్దాపురం

కట్టమూరులో గౌరీదేవి ఆలయం వద్ద, 1వ నెంబర్ సచివాలయం వద్ద వాలుతిమ్మాపురంలో నిర్మించనున్న మూడు అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణాలకు గురువారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిరియాల రాజా, వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, కట్టమూరు సర్పంచ్ దిమ్మల పుష్పరత్నం, ఉప సర్పంచ్ బండారు చంటిబాబు, ఎంపిటిసి రాయి వెంకటేశ్వరరావు, నల్లల సూర్య కుమారి, సొసైటీ చైర్మన్ నల్లల నాగేంద్రబాబు, నల్లల సూర్య కుమారి, బిక్కిన శేషు కుమారి, ఏలేటి అనంతలక్ష్మి, చల్లా రాజు, పెంటా విజయ్,రమణ పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ నిడదవోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
IA 513/2022, FD 275/15 in OS No. 701/2008

Between :
శ్రీమతి దువ్వాపు సత్యవతి అనే సత్తెమ్మ ...పిటీషనర్/వాది
Vs
శ్రీమతి గంటా సాయమ్మ (Died)
టేకు వరలక్ష్మి,
గంటా సాయి కుమార్ ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

పై నెంబరు గ్రంధములో పిటిషనరు తనకు రావలసిన 1/2వ వంతు వాటాలో 1వ వంతు వాటా ఆస్తి కొరకు ఈ పిటిషన్ షెడ్యూల్ ఆస్తిని వేలం వేయించుమని శ్రీకోర్టు వారిని కోరినందున, ఈ క్రింది పేర్కొనబడిన ఆస్తి ని **ది.25.11.2022వ తేదిన ఉదయం 10.30 గంటలకు** శ్రీకోర్టువారి సమక్షములో వేలం వేయుదరనియు, కాబట్టి వేలంలో పాల్గొనదలచిన వారు పై తేది, పై సమయమునకు శ్రీకోర్టు వారి ఎదుట హాజరై వేలంలో పాల్గొన వచ్చునని శ్రీకోర్టు వారి ఆదేశానుసారం ఈ ప్రకటన ఇవ్వటమైనది.

ఆస్తి షెడ్యూలు :

పశ్చిమగోదావరి జిల్లా, నిడదవోలు మండలం, నిడదవోలు సబ్-రిజిస్ట్రీ, నిడదవోలు పట్టణంలో గల డోర్ నెం.10-15-26 గా గల 91 చ॥గ॥లు స్థలంలో గల పెంకుటిల్లు మరియు స్థలానికి
హద్దులు : తూర్పు : ఎ. సాంబయ్య కొడుకు, **పడమర :** మీసాల శ్రీనివాస రావు కొడుకు, **దక్షిణం :** తురుగోపు వీర్రాజు, **ఉత్తరం :** రాజవీధి.
ఈ హద్దుల మధ్య 91 చ॥గ॥ల స్థలం, అందులో గల పెంకుటిల్లు సమస్త ఈజ్‌మెంట్ హక్కులతో సహా.

కర్రి వెంకటరమణ,
ఎమ్‌డి మహెబూబ్,
అడ్వకేట్స్, నిడదవోలు
సెల్ : **94917 14121, 90329 05147**
స్థలం : నిడదవోలు
తేది : **10.11.2022**

ప్రకటన

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, అమలాపురం
I.A. No. 800/2022 in **O.S. No. 8/2008**

బిట్వీన్:
గుళ్ళపల్లి సూర్యనారాయణ శర్మ మరియు 7గురు ఇతరులు ...*Petitioners/ Plaintiffs*
AND
మంగిపూడి గౌరి శంకరం మరియు 11 ఇతరులు ...*Respondents/ Defendants*

R-12: మంగిపూడి వ్యాఘ్రి సూర్య విజయవల్లి, D/o. మంగిపూడి గౌరి శంకరం, W/o. గొళ్ళకోటి రామకృష్ణారావు, వీరవల్లిపాలెం గ్రామము, అయినవిల్లి మండలం, కోనసీమ జిల్లా.

పైన పేర్కొన్న గ్రంధములో చనిపోయిన మొదటి ప్రతివాది అయిన మంగిపూడి గౌరి శంకరం గార్కి మీరు వారసులని పేర్కొంటూ మిమ్మల్ని ఆయన వారసులుగా చేర్చి పై గ్రంధము నడుపమని కోర్టు వారిని కోరుతూ పై నెంబరు పిటీషను, Petitioners దాఖలు చేసినందున, మీకు మహారాజశ్రీ కోర్టు వారు నోటీసులు పంపినను మీరు తీసుకొనకపోవడము వలన పై కోర్టు వారి ఆర్డర్ ప్రకారము ఈ ప్రకటన చేయడము జరిగినది. అందువలన పై గ్రంధము వాయిదా తేదీ అయిన **21-11-2022,** మీరు స్వయముగా గానీ, మీ లాయరు గారి ద్వారా గాని **ఉదయము 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరు అయి పై పిటీషనులో మీ అభ్యంతరములు తెలియచేయవలెను. లేనిచో మీ పరోక్షములో వ్యవహారము తీర్మానించబడును.

పి.సూర్యనారాయణమూర్తి
పిటిషనర్స్ అడ్వకేట్, రాజమండ్రి
9-11-2022 సెల్: 9885665808

మహారాజశ్రీ అమలాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 110/2018

Between:
వడ్డి లక్ష్మీ కిరణ్మయి -వాది
మరియు
వడ్డి బంగారమ్మ, వగైరా -ప్రతివాద్లు

To:
D-2: నేరేడిమిల్లి సుజాత, W/o. నాగేశ్వరరావు, టి.కొత్తపల్లి, ఐ.పోలవరం మండలం, MMD, Jr.C.J., D.No. B51/1, Lab Quartery, Bandila Guda, Kanchan Bag, Rangareddy District.
D-5: గెద్దాడ ప్రశాంతి, W/o. సత్తిబాబు, వడ్డిచెర్వు, H/o. పాత యింజరం గ్రామం, ఐ.పోలవరం మండలం.
D-6: వడ్డి చిన రామస్వామి, S/o. సుబ్బారాయుడు, Nr. PHC, అడవిపేట, టి.కొత్తపల్లి గ్రామం, ఐ.పోలవరం మండలం.

యీ పై నెంబరు దావాను వాది మీపైన దావా షెడ్యూల్డు దాఖలాస్తిలో తన వాటాను విభజించి తనకి అప్పగించమని మున్నగు పరిహారము కోరుతూ పై నెంబరు దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు శ్రీ కోర్టు వారు పలుమార్లు సమన్లు పంపియున్ననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు దావాలో మీకు సమన్లు నిమిత్తం మీ హాజరు నిమిత్తం వాయిదా **ది. 18-11-2022వ తేదీ** అయి వున్నది. కావున వాయిదా రోజు మీరు స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెనన్నీ, అట్లు కాని యెడల మీ పరోక్షమందున తీర్మానింపబడుననీ యిందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
కుచ్చర్లపాటి తాతంరాజు
గుత్తుల శ్రీనివాసరావు
అడ్వకేట్స్, ముమ్మిడివరం
అమలాపురం సెల్:9440041751
ది.10-11-2022 9440528135

నేరాలు ఘోరాలు

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గండేపల్లి

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రాజమహేంద్రవరానికి చెందిన దువ్వపు శ్రీను తన మోటార్ సైకిల్‌పై జెడ్.రాగంపేటలో బంధువులు ఇంటికి వెళ్లాడు. తిరుగు పయనంలో మల్లేపల్లి గ్రామ శివారున పోలవరం బ్రిడ్జి వద్దకు వచ్చేసరికి బైకు అదుపు తప్పడంతో డివైడర్‌ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంతో తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని వెంటనే రాజమహేంద్రవరంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటి నుంచి అక్కడే చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

ప్రకటన

మా క్లయింటు అయిన తూర్పుగోదావరి జిల్లా, యు.కొత్తపల్లి మండలం, రమణక్కపేట గ్రామం కాపురస్తులు **అబ్బిరెడ్డి చిన్నారెడ్డి గారి కుమారుడు రామకృష్ణారెడ్డి గారు** నాకు యిచ్చిన సంజాయిషీపై తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు అబ్బిరెడ్డి రామకృష్ణారెడ్డి గారు రమణక్కపేట గ్రామ కాపురస్తులు పెనుమల్లు నూకరెడ్డి గారి కుమారులు పాపిరెడ్డి, సత్యనారాయణ, నాగేశ్వరరావు, వెంకట సూర్య సుబ్బిరెడ్డి, నూకారెడ్డి, వెంకట శ్రీనివాసరెడ్డి గార్ల నుండి సర్వే నెంబరు 340, డోరు నెం. 4-113 గల యింటికి సమీపముననున్న 123 చ॥గ॥ ఖాళీ స్థలము రిజిష్టరీ క్రయ దస్తావేజు రీత్యా డాక్యుమెంటు నెం. 2684/22 కొనుగోలు చేసియున్నారు. సదరు పెనుమల్లు నూకారెడ్డి గారు ది. 29-10-1969 సం॥ తేదీకి అబ్బిరెడ్డి నాగిరెడ్డి గారు క్రయ దస్తావేజు రీత్యా డాక్యుమెంటు 2061/1969 పిఠాపురం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టరీ పొందియున్నారు. సదరు నూకిరెడ్డి గారు ఆయన జీవితకాలం సర్వ హక్కులతో అనుభవించుచూ యింటిస్టేట్‌గా కాలం చేయగా, వారి అనంతరం వారి భార్య కూడా కాలం చేయగా వారి అనంతరం పైనుదహరించిన వారి కుమారులు పాపిరెడ్డి, సత్యనారాయణ, నాగేశ్వరరావు, వెంకట సూర్య సుబ్బిరెడ్డి, నూకారెడ్డి, వెంకట శ్రీనివాసరెడ్డి గార్లకు దఖలు పడి అనుభవించుచున్నారు. సదరు నూకిరెడ్డి గారికి పైనుదహరించిన వారు తప్ప మరి ఎవ్వరూ వారసులు లేరు. వారి అనంతరం వారి వారసులు అనుభవించుచున్నారు. వారసులు అనంతరం నా క్లయింటు కొనుగోలు చేసి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు ఆస్తి నా క్లయింటు అబ్బిరెడ్డి రామకృష్ణారెడ్డి గారు స్వాధీనములో ఉండి అనుభవించుచున్నారు. సదరు షెడ్యూలు ఆస్తికి ఎవరికైనా ఏమైనా రైట్స్, క్లయిమ్స్, తనఖాలు, కోర్టు లావాదేవీలు ఉన్న యెడల ఈ దిగువ నుదహరించి అడ్రస్ వారికి గాని, నా క్లయింటు రామకృష్ణారెడ్డి గారికి ఈ పేపరు ప్రకటన వెలువడిన 7 రోజులలోగా తెలియపర్చవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

షెడ్యూలు

తూ॥గో॥జిల్లా, పిఠాపురం సబ్ డి., కొత్తపల్లి మండలం, రమణక్కపేట గ్రామపంచాయితీలో చేరిన రమణక్కపేట గ్రామం తాలూకు సర్వే నెం. 340, డోర్ నెం. 4-113రు గల యింటికి సమీపములో గల చ॥గ॥ 123రు = 102.09 చ॥మీ॥ ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.
తూర్పు: 30.6 అ॥ కూతా సూరిబాబు గారి స్థలం. **పడమర:** 30.6 అ॥ అబ్బిరెడ్డి సూర్యనారాయణ గారి స్థలం. **ఉత్తరం:** 36.3 రాజవీధి. **దక్షిణం:** 36.3 పెనుమల్లు నూకిరెడ్డి, అబ్బిరెడ్డి చిన్నారెడ్డి గార్ల స్థలం.

వేగుళ్ళ వెంకట రమణమూర్తి, అడ్వకేట్
డోర్ నెం. 9-4-4, ముసునూరివారి వీధి,
గాంధీనగర్ పోస్టాఫీసు దగ్గర,
కాకినాడ-4, సెల్: 9866033899

పేపరు ప్రకటన

మా క్లయింటు అయిన కాకినాడ జిల్లా, కరప మండలం, పెనుగుదురు గ్రామం, డోర్ నెం. 3-68లు కాపురస్తులు **రెడ్డిపల్లి వరలక్ష్మీదేవి,** D/o. **రెడ్డిపల్లి శివయ్య** గారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

ఒరిజినల్‌గా యీదిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి మరికొంత ఆస్తిని సంకురాత్రి మీనాగారు ది. 21-1-1991 (నెం.246/1991)గా య. 4-00 భూమి ది. 26-10-1994 (నెం. 5575/1994) రీత్యా 0.80 సెంట్లు భూమిన్ని, ది. 5-10-1995 (నెం. 5909/1995) రీత్యా య. 1-00 భూమిన్ని, ది. 12-9-1996 (నెం. 6008/1996 & నెం. 6009/1996) రీత్యా య. 1-00 ట్లు భూమిన్ని వెరశి య. 6.80 భూమిన్ని సదరు 5 క్రియ దస్తావేజుల రీత్యా కాకినాడ రూరల్ తూరంగి గ్రామం తాలూకు భూములను పొందియున్నారు. దర్మిలా సదరు సంకురాత్రి మీనాగారు అవివాహితగా ది. 8-7-1999 సం॥ తేదీన కలకత్తాలో మరణించినారు. సదరు మరణాన్ని ధృవీకరిస్తూ కలకత్తా మునిసిపాలిటీ కార్పొరేషన్ వారు ఒక Death సర్టిఫికెట్‌ను ది. 8-7-1999లో యిచ్చియున్నారు. సదరు మీనాగారు మరణానంతరం ఆమె తల్లి తండ్రియైన భాగ్యలక్ష్మీ మరియు గోపాలకృష్ణ గార్కి హిందు వారసత్వ రీత్యా దఖలుపడగా దర్మిలా వారు సంకురాత్రి మీనా, వారి సోదరి అయిన ప్రీతికృష్ణ గార్కి ఒక దానపట్టా దస్తావేజును ది. 4-7-2009 (నెం. 4335/2009) దాఖలు పడిన దక్షిణం వైపు య. 4-00 భూమిని ఇతర భూమితో కలిపి లే-అవుటు చేసి అమ్ముటకు గాను వారి తండ్రి గార్కి ది. 12-3-2010 (నెం. 53/2010-BK-4)గా కాకినాడ SRO లో GPA ను రిజిష్టరు చేయించి ఇవ్వగా సదరు GPA పురస్కరించుకుని లే-అవుటు కాబడిన L.P. నెం. 99/2012/R గా RDDTCP, రాజమండ్రి వారిచే అప్రూవల్ కాబడిన లే-అవుటు దాఖలా ప్లాట్లలో ప్లాటు నెం.9 దాఖల స్థలంలో దక్షిణం వైపు 222.22 చ॥గ॥ల స్థలంను మా క్లయింటు రెడ్డిపల్లి వరలక్ష్మి దేవి గార్కి ది. 9-8-2012 (నెం. 7492/2012) క్రియ దస్తావేజు రీత్యా అమ్మియున్నారు. కావున సంకురాత్రి మీనా గారి వారసులు పైన తెలిపిన వారు తప్పా మరే ఇతర వారసులు ఆమెకు లేరని, ఎటువంటి Family Members Certificate యీరోజు వరకు కూడా తీసుకొని యుండలేదు. కావున సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి అభ్యంతరాలు, కోర్టు లావాదేవీలు, తనఖాలు ఏమైనా ఉన్నచో యీరోజు లగాయితు వారం రోజులలో డాక్యుమెంట్లు ఆధారములతో తెలియపరచవలెను. ఎటువంటి క్లయిములు మా క్లయింటును బైండు చేయవని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

తూ॥గో॥జిల్లా, కాకినాడ రూరల్, కాకినాడ రిజిస్ట్రారులో చేరిన తూరంగి గ్రామం తాలూకు జిరాయితీ పల్లం సర్వే నెం. 53/9, 55/2, 54 ర్లు దాఖల య. 2-94 సెంట్లు భూమిని, సంకురాత్రి రజనీ కిరణ్, బండారు నాగేశ్వరరావు గార్ల తాలూకు య. 1-45 భూమి కలిపి మొత్తం య. 4-39 ట్లు భూమిని వ్యవసాయేతర భూమిగా కన్వర్షన్ చేయించి RDDTCP రాజమండ్రి వారిచే L.P. నెం. 99/2012/R గా అప్రూవల్ కాబడిన ప్లాట్లులో ప్లాటు నెం.9 దాఖల చ॥గ॥ 255.55 స్థలంలో దక్షిణం వైపు చ॥గ॥ 222-22 లు ఖాళీ స్థలంకు హద్దులు.
తూర్పు: అ. 40లు - 33 వెడల్పు రోడ్డు. **పడమర:** అ. 40లు - ప్లాటు నెం. 24 స్థలం. **ఉత్తరం:** అ 50లు - తుమ్మలపల్లి లీల నాగ సూర్యప్రభ గారు క్రియం పొందిన యీ ప్లాటులో మిగతా స్థలం. **దక్షిణం:** అ. 50లు - అ. 33లు వెడల్పు గల రోడ్డు.

వేగుళ్ళ వెంకట రమణమూర్తి, అడ్వకేట్
డోర్ నెం. 9-4-4, ముసునూరివారి వీధి,
గాంధీనగర్ పోస్టాఫీసు దగ్గర,
కాకినాడ-4, సెల్: 9866033899